



శ్రీరస్తు

శ్రీ [illegible] జయమస్తు

[illegible]

[illegible] గా తప్పులు సవరించబడి

[illegible] సూర్యనారాయణగారిచే

స్వకీయ

ఆనంద బాల సరస్వతీ ముద్రాక్షరశాలలో

ముద్రింపించి ప్రచురింపబడెను.

విశాఖపట్టణము.

1917



శ్రీరస్తు.

శ్రీవిఘ్నేశ్వరుని

చ వి తి ప ద్య ము లు.

శ్రీ శంభుతనయునకు। సిద్ధగణనాధునకు। వాసిగలదేవతావందితునకు। ఆసరసవిద్యలకు ఆదిగురువైనట్టి। భూసురోత్తమలోకపూజితునకు॥ జయమంగళం నిత్యశుభమంగళం॥

నేరేడుమారేడు నెలవంకమామిడిదూర్వాలు చెంగల్వయుత్తరేణి। వేరువేరుగదెచ్చివేడ్కతో పూజింతు పర్వమున దేవగణపతికినిపుడు॥జయ॥

సుచిరముగభాద్రపద శుద్ధచవితియందు పోసగసజ్జనులచే పూజగొల్తు। శశిచూడరాకున్న చేకొంటినాకవ్రతము పర్వమున దేవగణ పతికినిపుడు॥జయ॥

పానకము వడపప్పు పనసమామిడిపండ్లు దానిమ్మఖర్జూ

రదాక్షపండ్లు। తేనెతోమాగిన తియ్యమామిడిపండ్లుమా కుబుద్ధిచ్చ్యగణపతికినిపుడు ॥జయ॥

చిన్న చెంబుతోనీళ్లు కొబ్బరికాయ యుదకంబులెల్లంబు బెల్లం బుఅరటిపండ్లు। తేనెతోమాగిన తియ్యమామిడిపండ్లుపర్వ మున దేవ గణపతికినిపుడు॥జయ॥

కోటలోనేపుట్టి కోటలోనే పెరిగి కోటమెక్కినవాడు కొ మ్మనిగుల। ఆకాశబాణాలు భూచక్రగొడుగులు బాగా యుప్పుద్దండవీరన్నకు॥జయ॥

మోదుగపువుండ్రాళ్లుముద్దపప్పునెయ్యిఆదిగాగలతే నెయమృతాన్నము! ఆహారతృప్తిగా తానారగించుచు పర్వమునదేవగణపతికినిపుడు॥జయ॥

బంగారుగడపలే కుందనపుశలుపులే బంగారుస్థంబాల పాలవల్లి। అంగనలు చెలరేగి హారతులుయిచ్చేరు బంగారు యయ్యకు భ్రమరాంబకు॥ జయ॥

ఎలుకగుర్రమునెక్కి యెంతవేడుకతోను మలయుచు నున్నట్టి మానగిరుఁలు। తళుకుదంతముక్రింద తనబొజ్జకడ లంగ పలుకులోనేపలుకు పరమేశుకు॥జయ॥

ఓబొజ్జగణపయ్య నీబంటునేనయ్య వుండ్రాళ్ళమీదికి

శంకుబంపు ! కమ్మనినెయ్యియును కడుముద్దపప్పుయును బొజ్జవిరగ తినుచుపోరలుకొనుచు॥జయ॥

వెండిపళ్ళెములోన వెయికోలవత్త్యాలు కొండలుగ నిలముల క్షలయుబోసి। మోదుగనుఫాలములు మెడనిండ వేసుకొని దండిగానికిత్తుధవళారతి॥జయ॥

పువ్వులనినుగొల్తు పుష్పాలనినుగొల్తు గంధాననినుగొల్తుకస్తూరినీ। యెప్పుడానినుగొల్తునేకచిత్తంబున పర్వామునదేవగణపతికినిపుడు॥జయ॥

పార్వతీపుత్రునకు భవ్యచారిత్రునకు గీర్వాణపద్మదళనేత్రునకుసుగీర్వాణస్తోత్రునకుకీర్తిసంపన్నునకుపర్వమున దేవగణపతికిసిపుడు॥జయ॥

నన్నూరువరహాల నానుకుచ్చులుదండ మున్నూరువరహాలుముత్యములును। మెండుగరత్నాలు చెక్కినాకడియాలు భగ్నస్వరాలునూభ్రమరాంబకు॥జయ॥

శ్రీమూర్తివంద్యునకు చిన్మయానందునకు పామరస్తోత్రునకు శాశ్వితునకు। సోమార్కనేత్రునకు సుందరాకారునకు కామరూపికిని శ్రీగణనాథునకు॥జయ॥

ఏకదంతంబును ఎల్లగజవదనంబు వాకయినతొండం

బుబలుపుకడుపు। జోకయిన మూషకము పారిదినెక్కాడు
చుచు భవ్యమున దేవగణపతికినిపుడు॥ జయ॥

మంగళము మంగళము మార్తాండ తేజునకు మంగళ
మునర్వజ్ఞ వందితునకు। మంగళము ముల్లోక, మహితసం
చారునకు మంగళము దేవగణపతికినిపుడు॥ జయ॥

గిరికి మంగళగిరికి గిరినారసింహునకు పానకాలయ్యకును
పరమేశునకు। అతివమంగళగిరిలో [illegible]ందముగ నెలకొన్న
అచ్యుతుడు శ్రీనారసింహునకును॥ జయ॥

బంగారు చెంబుతో గంగవుదకము తెచ్చి సంగిలిగ శివునకు
జలకమార్చి। మల్లెపువ్వులు తెచ్చి ముదహారపూజింతు
రంగయిననాప్రాణ లింగమునకు॥ జయ॥

పట్టుచీరెలు మంచి పాడివంటలు గల్గి గట్టిగాకనకములు
కరులుహారాలు। యిష్టసంపదలిచ్చి యేలినస్వామికి పట్టభ
ద్రునిదేవ గణపతికిని॥ జయ॥

పండుగయని నేడు ప్రియముతో నినునిల్పి కొంతుగాపూ
జలుమెప్పు చేసి। దండిగా వరములు దయచేసి మరియు నాకం
దములు గ్రామమయ్య దయతోడను॥ జయ॥

సిద్ధవిఘ్నేశ్వరా। ప్రసిద్ధిగా బూజించి యొనరంగనిరువది

నాయుకల్వపత్రి। దానిమ్మమరువము దర్భవిష్ణుక్రాంత వుమ్మెత్తదూర్వాలువుత్తరేణి॥ జయ॥

కలువలుమారేడు గన్నేరుజిల్లేడు దేవకాంచనరేగుదేవదారు। జాజిబలురక్కసి జమ్మివాసనపువ్వు గరికమాచిపత్రిమంచిమొలక। అగరుగంధమక్షిత ధూపదీపనైవేద్యతాంబూలపుష్పోపహారములు- భాద్రపద శుద్ధచవితినిపగటివేళను, కుడుములను నానుబాలువుండ్రాళ్ళుపప్పుపాయసముజున్ను తేనెయు పంక్తిమీరకోరిపూజింతు నిన్నెపుడు కోర్కెలలర॥ జయ॥

మంగళంబనినిన్ను మహిలోనగొలచెడుఅంగజాముండరుల ఆత్మలోను- పొంగుచుందువు దేవపూజలుగొనుటకై భంగపెట్టకుమమ్ము భక్తుడనుచు॥ జయ॥

ముక్కంటితనయుడని ముదముతో నేనును చక్కనైనవస్తుసమితిగూర్చి-సక్రముగ మనమునునీయందునేనిల్పి నిక్కవగుపూజలానింపుజేతు॥ జయ॥

రజతగిరినిలయునను సుతుడవై జన్మించి గజవదనుడటంచుఘనతజెంది- భుజియించుమాయింటభుక్తిశేషములేక భజనజేసెద నేను భక్తితోను॥ జయ॥

మల్లెలా మొల్లలా మంచిసంపెంగలాచల్లనైనా గంధ
సారములను- ఉల్లమలరగ మంచివృత్తమగుపూజలాకొల్ల
లుగ నే జేతు శ్రీవిఘ్నేశ్వరా॥ జయ॥

దేవాదిదేవునకు దేవతారాధ్యునకు దేవేంద్ర వంద్యు
నకు దేవ్రకునకు, దేవతలుమిమ్ముగొల్చి తెలిసిపూజింతురు
భవ్యముగ దేవగణపతికినిపుడు॥ జయ॥

చెంగల్వచామంతి చెలరేగిగన్నేరు తామరతంగేడు
రుమగాను- పుష్పజాతులు తెచ్చిపూజింతు నేనిపుడు బహు
బుద్ధిగణపతిని బాగుగాను॥ జయ॥

మారేడుమామిడి మాదీఫలంబులుఖర్జూర పనసలు
కదళికములు- నేరేడునారింజ లొంకాయ తేనెయు చాల
గానిచ్చెదను చదువుతోనూ॥ జయ॥

సకలపూజలతోను సంభ్రమముగ జేసెదను కర్పూరహార
తులు ఘనముగాను-పంచభక్ష్యాన్నములు పాయసంబు
నుమంచి నైవేద్యమును జేతు నయముగాను॥ జయ॥

మరువకనుసువర్ణ మంత్రపుష్పము వేదుదు తాంబూల
ములనిత్తుగరుచుగాను- ఆహారతృప్తి వైభవముగ నన్నే
బుపిలిచ్చి రక్షించు శ్రీగణపతి॥జయ॥ సంపూర్ణము॥

శ్రీపార్వతీదేవి కోపంబునం జంద్రుఁ శాపింపనాఁడాదియా
చౌతిచంద్రుఁ న్విలోకింపగా నోడి లోకంబులెల్లన్ భయా
క్రాంతమై యుండగా నంత శ్రీకృష్ణదేవుండు గోక్షీరపాత్రాం
తరంబందు గాన్పించు తచ్చంద్రబింబంబు గాంక్షించి నాకో
కల్ల బల్ నింద సంప్రాప్తమౌనంచు శంకించి గానిమ్ము నాచే
తనీనింద నీశాపముల్ దీరునంచున్ బదార్వేలవాల్గంటు
లం గూడి యిష్టోపభోగంబులం బొందుచుండంగ నా సూర్యు
నర్చించి తాఁదెచ్చిన్నట్టి సద్దివ్యరత్నంబు నాసత్యభా
మాపిత్రుఁ శౌరిఁ గోరంగ దానివ్వకన్ దమ్ము కంఠంబునం
జేర్పఁగా దాల్చి దావేటకై పోవఁగా కాననంబందు వర్షంబు
చే డస్సియున్నట్టి భూజానిఁ బట్టి సింగంబు దున్మాడి తద్రత్న
ముం గంఠభాగంబునం దాల్చి దేదీప్యమానంబునం బోవు
చున్నంతటన్ సత్యవంతుండు భల్లూకనాథుండు తత్సింహ
ముం జూచి మాణిక్యముప్పొంచుఁ గోరంగ గడుంభ్రాంతిచేని
వ్వఁగా లేని పంచాస్యముం జంపి తేజోమయంబైన రత్నంబు
తత్పుత్రికాడోలికాగ్రంబునం గట్టియున్నంత దమ్ముఁడుత
త్కాననాంతంబునం దచ్చటాలించి భూమీశుఁడా రత్నముం
గోరి శ్రీకృష్ణుఁడీ ఘోరవుం జేసెనంచున్ వచింపంగ నారా

యణుండల్ల శుభ్రాంశుమాహాత్మ్య మంచాత్మనూహిం
చి వేగంబదానేగి యర్యాననంబందు బంచత్వముంగన్న
భూజానినింసింగముంగాంచి యాజాడఁబోవన్ గుహామధ్య
భాగంబునన్ వెల్గుమాణిక్యముంజూచి వేబుచ్చికొన్నన్ము
రారాతి నాజాంబవంతుండు వీక్షించిముయ్యేడు వారంబు
లంబోరి దానొప్పియీతండువైకుంఠుడంచున్ నుతిన్ జేసి
తత్పుత్రికారత్నమున్ రత్నమున్ దెచ్చియర్పింపఁగోవిందు
డానందముంజెంది తద్రత్నమున్ రాజుచేనిచ్చి వృత్తాంత
మెల్లన్ వినంబల్కఁగా భూమికాంతుండుబల్భీతిచే సత్య
భామన్ సమర్పించి యారత్నమర్పింపఁగానొల్లకన్ వారి
జాక్షుండు వారిర్వురంబెండ్లియై వేడ్కఁగ్రీడింపుచున్నాడు
చారిత్రమెవ్వండు విన్నన్ సుధాంశున్ విలోకింప సంప్రా
ప్తమౌనిందలంబాతురంచానతిచ్చెన్ దయాసింధుఁడద్దేవు
వాక్యంబుచే లోకమెల్లన్ మహామోదమున్ జెంది నిర్భీత
మయ్యెన్ భవద్దివ్యచారిత్రమేనిట్లు బూదండగాఁగూర్చియ
ర్పించితింగాన సంతోషచిత్తంబునందీనినైకొంచునీసత్కృ
పాదృష్టివీక్షించుమన్నన్ నమోవిష్ణురాజానమోభాను
తేజా నమోభక్తమందారభూజానమస్తే నమస్తే నమః॥ శ్రీ

జాబులు.

(మోహాసంబంధమైనవి.)

సెట్టి లక్ష్మీనరసింహ విరచితము.

జేబులో నిముడుటకు డెమ్మీ 16 సైజున క్రౌను కాగితములమీద స్ఫుటమైన పెద్దయక్షరములతో పాదములు వేఱువేఱుగా నూరు పద్యములును ముద్రింపించుచున్నారము. మిగుల శృంగారముగా నుండును. రసికులకు మిగుల నవసరము. ఉత్తర ప్రత్యుత్తరములు వ్రాసికొనుటకు పనికివచ్చును. ప్రతిపద్యమునందును చమత్కృతికలదు. కవిత్వము మిక్కిలి మెత్తనిది.

మచ్చుకు రెండు పద్యములు.

౧. సరసుఁడవంచు నిన్గని ప్రసంగొనరించితిఁ గాని సంతసం|
దిగు పదారవిందములు నీవన సొందుకు మోహమొందగా నే|
లిరిగెడు కాలు నీదయిన, తిట్టెనె నట్టిది నాడు నోరు: వే|
సరమున సెంచి, ముద్దుల నొగింపుము నా పెదవుల్ మనోహరా||

౨. పరవశమయ్యె నాయొడలు భాగ్యవశంబున నిన్ను సాక్షముకా|
నొక్కిన నీవుపొందున మనోహర! యవ్వెడ నొత్తుకోని మేల్|
ప్రన మొత్తనా విరులపైని పరుంటినో, చాపమీఁద నీ|
ఱాను సద్దుగొంటినొ యథార్థముగాఁగ తెలుంగనే సుమీ||

పా దృష్టి లేదా [illegible]

వెన్నెలపూడి నారాయణ, ప్రొప్రయిటర్,

ఆనంద బాల సరస్వతీ ముద్రాక్షరశాల,

[illegible]

10865